మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

మోత్కుపల్లి గ్రామ నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో డ్యానియల్

బంట్వారం/కోట్‌పల్లి ఫిబ్రవరి 5 : మొక్కల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో డ్యానియల్ పేర్కొన్నారు. బుధవారం కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్, నాగ్‌సాన్‌పల్లి, మోత్కుపల్లి, జిన్నారం, రాంపూర్ తదితర గ్రామాల్లో హరితహారంలో చేపట్టిన నర్సరీలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వచ్చే జూన్ నాటికి మొక్కలను నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. ఇందుకు ఇప్పటి నుంచే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎఫ్ఏలకు సూచించారు. ప్రధానంగా మంచి సారవంతమైన మట్టిని బ్యాగులలో నింపాలన్నారు. అదే కాక ఇప్పటికే పెరిగిన మొక్కలను బ్యాగ్ రీఫిల్లింగ్ చేయాలన్నారు. మొక్క వయసుకు తగ్గట్టు బ్యాగుల సైజ్‌లను వాడాలని, అవసరమైన వాటిలో మట్టిని నింపి, మొక్కల రిప్లేస్‌మెంట్ సైతం చేసుకోవాలన్నారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని మొక్కలను జాగ్రత్త గా పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలకు నీళ్లు పట్టాలని, ఎండ నుంచి కాపాడేందుకు గ్రీన్ స్క్రీన్‌లను వాడాలన్నారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు

బాల్యవివాహాలు చేస్తే చర్యలు తీసుకుంటాం

మర్పల్లి, ఫిబ్రవరి 5: బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవని ఎస్సై సురేశ్ అన్నారు.. మండల పరిధిలోని బూచన్‌పల్లి గ్రామంలో డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలపై పోలీస్ కళాజాత బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాల గురించి, రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు చేస్తే వచ్చే పరిణామాలను వివరించారు.. ఎక్కడైన బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలుస్తే, మానవ అక్రమ రావాణా జరిగితే 1098కు డయల్ చేయాలన్నారు. గ్రామాల్లో అందరూ కలిసి మెలసి ఉండాలని గొడవలకు దిగొద్దని సూచించారు.

ఉత్తమ ఎంపీడీవోకు సన్మానం..

కులకచర్ల, ఫిబ్రవరి 5 : కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణకు ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు రావ డంతో కులకచర్ల మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మారుమూల గ్రామంలో విధులు నిర్వ హిస్తూ అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన తమ ఎంపీడీవో పాత్ర అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కులకచర్ల, ఫిబ్రవరి 5 : మండల కేంద్రంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరుకావాలని దేవాలయ ఉత్సవ సమితి సభ్యులు డీఎస్సీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ఉత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ నెల 8 నుంచి 10వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి, ఉత్సవ సమితి సభ్యులు వినోద్, సురేశ్, ఆనందం, శేఖర్ పాల్గొన్నారు. కాగా ఉత్సవాలకు కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు రూ. ఐదు 5వేలు విరాళం అందించారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

యాలాల, ఫిబ్రవరి5: బషీరాబాద్ మండలం మండలం నవల్గా గ్రామంలో ఇంటి భూతగాదా, పాత కక్షల నేపథ్యంలో హత్య చేసిన నిందితులను పోలీసులు మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణారెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. మృతుడు మాల శామప్ప(38)ను ఇంటి భూతాగాదా, పాత కక్షల నేపథ్యంలో హత్య చేయాలని వదిన మాల సుగుణమ్మ అదే గ్రామానికి చెందిన మాల శివకుమార్(27), కొత్త విజయకాంత్(28), విశ్వ నాథ్(29)లతో రూ.50 వేలకు ఒప్పందం కుదుర్చుకొని రూ.10వేలు అడ్వాన్స్‌గా ఇచ్చింది. సోమవారం పథకం ప్రకారం నవల్గా శివారు తాత గుడి సమీపంలోని రాథోడ్ మోహన్ వ్యవ సాయపొలంలో మృతుడు మాల శామప్పకు మద్యం తాగించి ముఖంపై పిడి గుద్దులు గుద్ది, గొంతు నులిమి చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రించే ప్రయత్నంలో భాగంగా రోడ్డు పక్కన పడుకోబెట్టారు. తాండూరు రూరల్ సీఐ నగేష్, ఎస్ఐ శంకర్ ఇతర పోలీస్ సిబ్బంది హత్య జరిగిన 24 గంటల్లో నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తెలిపారు.

ప్రశ్నించిన ప్రియురాలిపై దాడి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 5: తనను ప్రేమిస్తూ.. మరో యువతితో ఎందుకు తిరుగుతున్నా వంటూ ప్రశ్నించినందుకు ప్రియురాలిపై దాడికి పాల్పడిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. మాదాపూర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న యువతి(24)కి మూడేళ్లనుంచి ప్రసాద్ అనే వ్యక్తి ప్రేమలో ఉన్నాడు. హైల మ్ కాలనీలో నివాసం ఉంటున్న ప్రసాద్ ఇంటికి అప్పుడప్పుడూ వచ్చే యువతి శారీరకంగా దగ్గరయింది. కాగా..కొంతకాలంగా ప్రసాద్ మరో యువతితో తిరుగుతున్న విషయాన్ని గుర్తిం చి.. మాట్లాడాలని అతడిని జూబ్లీహిల్స్ రోడ్ నం 10(సి)కి పిలిచింది. అప్పటికే మద్యం మత్తు లో ఉన్న ప్రసాద్‌ను నిలదీసిన యువతిపై తీవ్ర ఆగ్రహంతో దాడికి పాల్పడ్డాడు. బాధిత యు వతి.. తన సోదరికి ఫోన్ చేసి విషయం చెప్పగా ఆమె అక్కడకు చేరుకుంది. అయినా హాస్టల్ వద్దకు కూడా వచ్చి ఇలాగే కొడతానంటూ బెదిరించి వెళ్లిపోయాడు. తీవ్రంగా గాయపడిన బాధిత యువతి తన సోదరి సాయంతో మంగళవారం రాత్రి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమేరకు నిందితుడు ప్రసాద్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రూ.1,65,000 జరిమానా విధింపు

- ఉపాధిహామీ అమలులో అవకతవకలు
- 15వ విడత సామాజిక తనిఖీ
- తప్పు చేస్తే చర్యలు తప్పవు : డీఆర్‌డీవో

పరిగి, ఫిబ్రవరి 5 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలులో జరిగిన తప్పిదాలకు సంబంధించి అధికారులు రూ.1,65,000 జరి మానా విధించారు. 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్య క్రమం బుధవారం పరిగిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగింది. సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, ఎంపీడీవో కరీం, అంబుడ్స్‌మెన్ రాములు, విజిలెన్స్ ఏపీడీ సరళకుమారి, అసి స్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగి మండలంలోని 37 గ్రామపంచాయతీలలో నిర్వహించిన ఉపాధిహామీ పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ వివరాలను సంబంధిత బృందం గ్రామపంచాయతీల వారిగా చదివి వినిపించారు. వివిధ పనులు చేపట్టడంలో జరిగిన తప్పిదాలకు సంబంధించి ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు పలువురికి మండల వ్యాప్తంగా మొత్తం రూ.1,65,000 జరిమానా విధించారు. అలాగే రూ.4,77,833 రికవరీ చేయాలని ఆదేశించారు. ఇకమీదట ఉపాధి హామీ పనులు నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని డీఆర్‌డీవో శ్రీనివాస్ సూచించారు. ఏ చిన్న అవకతవకలు జరిగినా చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఏపీవో శోభారాణి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

పరిగి, ఫిబ్రవరి 5 :పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం కుటుంబసభ్యులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య పరిగిలోని నివాసంలో జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేయగా, తల్లి గిరిజాదేవి, భార్య ప్రతిమారెడ్డి మహేశ్‌రెడ్డికి కేక్ తినిపించారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరిగిలో మహేశ్‌రెడ్డిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు మహేశ్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆటో లారీ ఢీ ఇద్దరికి తీవ్ర గాయాలు

యాలాల, ఫిబ్రవరి 5: ఆటో లారీ ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండల పరిధిలోని హైదరాబాద్, కొడంగల్ రోడ్డు మార్గంలోని ప్రతిభ పాఠశాల సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్ర కారం... బుధవారం యాలాల నుంచి తాం డూరుకు వస్తున్న జిన్గుర్తికి చెందిన ఆటోలో ఆటో డ్రైవర్ దాస్‌తో సహా అతని బావ సతీ ష్ లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా లో సయ్య ద్ నజీర్, నాసిం బేగంలు తాండూరు రావడానికి ఆటో ఎక్కారు. ఆటో కాగ్నా బ్రిడ్జ్ దిగగానే ప్రతిభ స్కూల్ సమీపంలోకి రాగానే లారీ ఢీ కొట్టడంతో అదుపు తప్పిం ది. అందులో ప్రయాణిస్తున్న సయ్యద్ నజీ ర్, సతీష్‌లకు తీవ్ర గాయాలు కాగా, ఆటో డ్రైవర్ దాస్, నాసిం డేగంలకు స్వల్ప గా యాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా తాండూ రు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

ఎల్బీనగర్, ఫిబ్రవరి 5: సరూర్‌నగర్ చెరు వు భవానీశంకర్ దేవాలయం వెనుకవైపు చెరువు నాలాలో ఓ వ్యక్తి మృతదేహాన్ని సరూర్‌నగర్ పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. పోలీసుల కథనం ప్రకారం.. బుధ వారం ఉదయం సరూర్‌నగర్ చెరువులో ఓ వ్యక్తి మృతదేహం ఉందని వచ్చిన సమా చారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చెరువులో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి విచారించారు. సదరు వ్యక్తి దుస్తువుల్లో లభించిన ఆధార్ కార్డు ఆధా రంగా మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ ప్రాంతా నికి చెందిన నాగమల్ల బాల్‌రాజ్ (60)గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చు రీకి తరలించి.. అనంతరం వారి బంధువు లకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

వెంగళరావునగర్, ఫిబ్రవరి 5 : నాకు ఈ జీవితం నచ్చడం లేదు..నన్ను క్షమిం చండి..అంటూ సూసైడ్ నోట్ రాసి ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి కథనం ప్రకారం..జిగి త్యాల జిల్లా, బుగ్గారం మండలం, గోపాల పురం గ్రామానికి చెందిన గంతుల కుమా ర్(28) ఎస్ఆర్‌నగర్ సమీపంలోని బీకే గూడలోని మాత టెంట్‌హౌస్ సమీపంలో స్నేహితులతో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నా డు. కుమార్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నా డు.. కాగా.. రూంలో ఉండే గంగాధర్ బుధ వారం ఉదయం తలుపు తెరిచేందుకు ప్ర యత్నించగా లోపలి నుంచి గడియ బిగించి ఉంది. అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలా నికి చేరుకున్న పోలీసులు తలుపులు పగల గొట్టి చూడగా..కుమార్ ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. ఆత్మహత్య చేసు కునే ముందు రాసిన సూసైడ్ లేకను పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఈ జీవితం నాకు నచ్చడం లేదు..నన్ను క్షమించండి అంటూ రాసి ఉంది. కుమార్ మృతదేహాన్ని కిందకు దింపి పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీకి తరలించారు. తం డ్రి గంగయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి సహజీవనం

మోసం చేసిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 5: పెళ్లి చేసుకుం టానని నమ్మించి.. ఎనిమిదేళ్లుగా సహజీ వనం చేస్తూ మోసం చేసిన వ్యక్తిపై జూబ్లీ హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ పీఎస్ పరి ధిలో నివాసం ఉంటున్న మహిళ(42) భర్తతో విడాకులు తీసుకుని తన కొడుకుతో కలిసి ఉంటుంది. ఎనిమిదేళ్ల క్రితం ఆమె ఉంటున్న ఇంట్లో అద్దెకు దిగిన శ్రీనివాస్ (40) అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తనకు పెళ్లయి విడాకులు తీసుకున్నానని, నువ్వంటే ఇష్టమని నమ్మించాడు. త్వరలో పెళ్లి చేసుకుంటానంటూ పలుమార్లు ఆమెను శారీరకంగా వాడుకున్నాడు. అయితే ఏళ్లు గడిచినా ఏదో ఒకసాకు చెబుతూ పెళ్లిమాటను దాటవేస్తూ వచ్చాడు. ఇటీవల ఆమె పెళ్లి గురించి గట్టిగా నిలదీయడంతో పెళ్లి చేసుకోలేనని, ఇంట్లో కుటుంబసభ్యులు ఒప్పుకోవడం లేదని, భారీగా కట్నం అడుగుతున్నారంటూ మొండికేశాడు. దీంతో తాను మోసపోయి నట్లు గుర్తించిన మహిళ బుధవారం పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్ మురళీధర్, ఎస్‌వో దేవి

కులకచర్ల, ఫిబ్రవరి 5 : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కులకచర్ల తహ సీల్దార్ మురళీధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అం దించాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఎస్‌వో దేవి ఉన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

పెద్దేముల్, ఫిబ్రవరి 5 : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మొబైల్ ఫోన్లు పోగోట్టు కున్నా మని వివిధ గ్రామాల నుంచి ఫిర్యాదులు రాగా సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని ఎస్ఐ శ్రీధర్ రెడ్డి బాధితులకు అప్పగించారు.



మర్పల్లి, ఫిబ్రవరి 5: మండలంలోని కొంషట్‌పల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ నాగేశ్ అనా రోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రామేశ్వర్ బుధవారం మండల నాయకులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం రూ.ఐదువేలు అందజేశారు.. అలాగే ఎస్‌కేఆర్‌ట్రస్ట్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి నాగేశ్ రూ.ఐదు వేలు అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎం.సురేశ్, దివాకర్, శేఖర్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ సంతోష్‌కుమార్

పరిగి, ఫిబ్రవరి 5: గ్రామాల్లో తాళాలు ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు జరుగుతుండడంతో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని పరిగి ఎస్ఐ సం తోష్‌కుమార్ సూచించారు. బుధవారం పరిగి మండలం రాపోల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి దగ్గర సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని, లేనియెడల గ్రామంలోని చౌరస్తాలలో, గ్రామ శివారులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఎవరెవరు గ్రామానికి వస్తున్నారు తెలుస్తుందన్నారు. ఎక్కడైనా దొంగతనాలు జరిగితే దొంగలను తేలికగా పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం అందరు స్మార్ట్ ఫోన్‌లు వాడుతుండడంతో వారిని లక్ష్యంగా ఎంచుకొని సైబర్ క్రైమ్ నేరగాళ్లు అనవసరమైన లింకులు పెట్టి, ఓటీపీల పేరుతో ఫోన్‌లు చేసి డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. ఈ విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

నవాబుపేట, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలోని పులుమామిడి ప్రాథమిక పాఠశాలకు గ్రా మానికి చెందిన రత్నమోళ్ల రవీందర్‌రెడ్డి రూ. ఆరువేల విలువగల బ్యాండ్ సామగ్రిని అందజేశారు. అలాగే కూలిపోయిన పాఠశాల ప్రహరీని తన సొంత ఖర్చులతో నిర్మించారు.

తాండూరు రూరల్, ఫిబ్రవరి 5: తాండూరు మండలం, కరణ్‌కోటలోని వడ్డేరకాలనీలో బుధ వారం సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో రూ. 15 లక్షల సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు ఉన్నారు.

మత్తు పదార్థాల నివారణపై దృష్టి పెట్టండి

సమీక్షా సమావేశంలో ఈడీ కమలాసన్‌రెడ్డి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా, వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమ లాసన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పని తీరుపై బుధవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆబ్కారీ నేరాల నియంత్రణ, డ్రగ్స్, గంజాయి నిర్మూలన, తదితర అంశాలపై ఈడీ.. అధికారులకు సూచనలు జారీ చేశారు. ఎస్‌టీఎఫ్ బృందాలు గత నెలలో నమోదు చేసిన ఎన్‌డీపీఎల్, ఎన్‌డీపీఎస్, గుడుంబా, అక్రమ మద్యం, తాడి అడ్మినిస్ట్రేషన్‌లో నమో దు చేసిన 53కేసుల వివరాలను పరిశీలించారు. నాలుగు ఎస్‌టీఎఫ్ బృందాలు గుడుంబాపై 8కేసులు, నాన్‌డ్యూటీ పెయిడ్ ఎన్‌డీపీఎస్‌లో 32కేసులు, ఎన్‌డీపీఎల్‌పై 5కేసులు, ట్రేడ్ వయోలెన్స్‌పై 7కేసులు నమోదైనట్లు ఈడీ వివరించారు.

నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్, డ్రగ్స్‌పై కలిపి మొతం 40 కేసులు నమోదు చేయడం పట్ల ఈడీ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇటీవల గోవా నుంచి నగరానికి తరలిస్తున్న నాన్‌డ్యూటీపెయిడ్ మద్యంను పెద్ద ఎత్తున పట్టుకున్న సిబ్బందిని ఈడీ అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెలలో పనితీరు సంతృ ప్తికరంగా ఉందని, ఈ నెలలో కూడా ఆదే స్ఫూర్తితో మరింత వేగం పెంచాలని, ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి కేసుల్లో నిందితులకు త్వరిత గతిన శిక్ష పడేలా కేసుల దర్యాప్తును పటిష్టంగా చేయాలని సూచిం చారు. నగరంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల ఆనవాలు లేకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు పనిచేయాలని సూచించారు. అనంతరం 'ఆపరేషన్ ధూల్‌పేట'లో ప్రతిభ కనబరిచిన నలుగురు ఎస్ ఐలు, ముగ్గురు కానిస్టేబుళ్లకు ఈడీ ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి, అదనపు ఎస్పీ భాస్కర్, ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి, ప్రదీప్ రావు, తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ పరీక్షలకు అనుమతించండి

ఓయూ విద్యార్థుల ఆందోళనబాట

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 5: సెమిస్టర్ పరీక్షలకు హాజర య్యేందుకు అనుమతించాలంటూ ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ విద్యార్థులు ఆందోళనబాట పట్టారు. ఆర్ట్స్ కళాశాల ఎదుట ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి, రాస్తారోకోకు దిగారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. 75 శాతం హాజరు లేదంటూ పరీక్షా ఫీజును సైతం స్వీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్ష ణమే పరీక్షా ఫీజు స్వీకరించి, పరీక్షలు రాసేందుకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశిం తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న తమను 75 శాతం హాజరు ఉండాలంటూ ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. గ్రూప్ 2 వంటి పరీక్షలకు సిద్ధమవుతూ 75 శాతం హాజరు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి, తమ పరీక్షా ఫీజును స్వీకరించాలని కోరారు. లేనిప క్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. యూని వర్సిటీ హాస్టళ్లు, మెస్‌లలో సరైన మౌలిక వసతులు లేకపోయినా ఏనాడూ పట్టించుకోని అధికారులు హాజరు శాతం నిబంధనను మాత్రం నిక్కచ్చిగా అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తమకు న్యాయం చేయాలంటూ నినదించారు.

BEFORE THE DYPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: MAHABUBNAGAR
Arbitration.No. 1 Of 2024
Between
MARGADARSI CHIT FUND Pvt. Ltd. Mahabubnagar Branch ... Disputant
And
K.Gopal and others ...Opponents
To
K.Rambhupal S/o K.Jangaiah, age 47 years, Occ: Business, R/o H.No. 18-403/19, New City Enclave, Shadnagar (Vg) and Mandal, Ranga Reddy District.
(Opponent No. 3)
WHEREAS The Disputant has filed above Dispute against your and others for Recovery of money. The said Dispute stands posted on **22-02-2025** for your appearance. You are hereby directed to appear before the above Chit Registrar/ Arbitrator by **11:00 AM,** on the said date in person or through advocate, otherwise the matter will be decided on the material available on records.
// BY ORDER OF THE DYPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
Date:05-02-2025
K.PRATAP KUMAR B.Com, LLB., Advocate, Krishna Nivas, H.No.1-4-130/A/7/B, Kamalanehru Colony, Bayammathota, Mahabubnagar .

IN THE COURT OF HON'BLE III ADDL. DISTRICT & SESSIONS JUDGE RANGAREDDY AT L.B.NAGAR.
O.S.No. 152 of 2024
Between:
Shakeel Ali Khan & another ...Plaintiffs
AND
Baddam Adi Reddy & others. ...Defendants.
NOTICE
To,
D.2). Sri. Baddam Tirupathi Reddy, S/o. Late B. Kista Reddy, R/o. H.No.3-37, Peddamangalaram Village, Moinabad Mandal, Ranga Reddy District.
D.3). Smt. Lakshmi, D/o. Late B. Kista Reddy, R/o. H.No.3-37, Peddamangalaram Village, Moinabad Mandal, Ranga Reddy District.
D.4). Smt. Shakunthala, D/o. Late B. Kista Reddy, R/o. H.No.3-37, Peddamangalaram Village, Moinabad Mandal, Ranga Reddy District.
....Defendants No.2 to 4
Take notice that our clients Shakeel Ali Khan & another filed O.S. No.152/2024 for Specific Performance of contract for Perpetual Injunction and to declare the registered sale deed Doc.No.2151/2023 & 2153/2023 dated 02-06-2023 as null, void, sham, bogus and not binding on the plaintiffs, you are arrayed as Defendants No.2 to 4 in the above suit. The matter is posted on 25.03.2025 for your appearance and Written statement.
You are therefore required to cause your appearance on 25-03-2025 at 10.30 A.M. before Hon'ble III Addl. District & Sessions Judge, Ranga Reddy District at L.B. Nagar, Ranga Reddy District either in person or through a pleader duly instructed in this regard otherwise the matter will be decided on its own merits. Hence this notice by order of Hon'ble Court.
Sd/- M/s. Md. Ajmal Ahmed
Adocate & Associates
Counsel for Plaintiffs
High Court of Judicature at Hyderabad
Res: # 9-2-410/B/13, Ahmed Colony
Langerhouz, Hyderabad-500008. TS
Cell: 09885587040